జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల వద్దకే ఈ ప్రభుత్వం వెళ్లి వైద్య సేవలు అందజేస్తోంది. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల్లోని పలు సచివాలయాల పరిధిలో వైద్య శిబిరాలు బుధవారం ఏర్పాటు చేశారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



పాతపట్నం: పెద్దలోగిడిలో వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఇంటికి వచ్చి వైద్యం అందించారు



కొద్ది రోజులుగా ఒంట్లో బాగోటం లేదు. ఆస్పత్రికి వెళ్లి డాక్టర్‌కు చూపించుకునేందుకు సమయం దొరకడం లేదు. పొలంలోనే సమయం గడిచిపోతుంది. ఇంటికొచ్చి రక్త పరీక్షలు చేశారు. బీపీ, సుగర్ ఉండటంతో మందులు ఇచ్చారు. మాలాంటి రైతులకు ఇంతకంటే ఇంకేం కావాలి.

– పేడాద పెంటయ్య, వీఆర్‌గూడెం, పొందూరు మండలం



ఎల్.ఎన్.పేట: కొమ్మువలసలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



బూర్జ: పెద్దపేటలో మాట్లాడుతున్న అడిషనల్ డీఎంహెచ్‌ఓ ఎన్.అనురాధ



బూర్జ: పెద్దపేటలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



ఆమదాలవలస రూరల్: పొన్నాంపేటలో 104 వాహనంలో గుండె పరీక్ష (ఈసీజీ) నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



నరసన్నపేట: జమ్ములో మందులు పంపిణీ చేస్తున్న పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య



నరసన్నపేట: జమ్ములోని వైద్య శిబిరం వద్ద క్యూలో ఉన్న రోగులు



కొత్తూరు: గూనభద్రలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



హిరమండలం: పెంద్రువాడలో రోగులకు కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



సరుబుజ్జిలి: చిగురువలసలో వైద్య పరీక్షల కోసం క్యూలో ఉన్న ప్రజలు



జలుమూరు: కొమనాపల్లిలో పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న గ్రామస్తులు



ఆమదాలవలస రూరల్: పొన్నాంపేటలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి

క్లుప్తంగా

నేడు జేఎస్‌సీ సమావేశం

నరసన్నపేట: స్థానిక పాత బస్టాండ్ వద్ద గల ఎస్‌వీఎల్ కల్యాణ మండపంలో గురువారం ఉదయం 10 గంటలకు జగనన్న సచివాలయ కన్వీనర్ల (జేఎస్‌సీ) సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఎంపీపీ ఆరంగి మురళీధర్, జేసీఎస్ మండల కన్వీనర్ సురంగి నర్సింగరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నరసన్నపేట ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు, బీసీ సెల్ జోనల్ కన్వీనర్ ధర్మాన కృష్ణచైతన్య హాజరవుతారన్నారు. సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొనాలని కోరారు.

88 మందికి కంటి పరీక్షలు



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ దుర్గాభవానీ

పొందూరు: స్థానిక సత్యసాయి సేవా మందిరంలో విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 88 మందికి వైద్య పరీక్షలు చేపట్టి, 22 మందిని ఆపరేషన్‌కు ఎంపిక చేశారు. కంటి వైద్య నిపుణులు దుర్గాభవానీ వైద్య పరీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా మందిరం కన్వీనర్ డి.రాధాకృష్ణ, కాంప్ కోఆర్డినేటర్లు సాయికుమార్, వెంకటరమణ పాల్గొన్నారు.

దోమ పోటుపై అప్రమత్తం



వరి పొలాన్ని పరిశీలిస్తున్న ఏఓ సునీత

నరసన్నపేట: మండలంలోని వరి (సాంబ) పైరులో దోమ మొదటి స్టేజ్‌లో ఉందని, దీనిపై రైతులు అప్రమత్తం కావాలని, పురుగు మందులు పిచికారీ చేయాలని నరసన్నపేట వ్యవసాయాధికారి కె.సునీత తెలిపారు. కామేశ్వరిపేటలో వరి పైర్లును రైతులతో కలిసి పరిశీలించారు. సాంబ వరి పైరులో అక్కడక్కడ దోమలు కనిపిస్తున్నాయన్నారు. మొదటి స్టేజ్‌లో దోమ ఉంటే ఎస్ఫేట్ 250 గ్రాములు ఎకరాకు పిచికారీ చేయాలన్నారు. అధికంగా ఉంటే స్థానిక వ్యవసాయ అసిస్టెంట్ల సలహా మేరకు పురుగు మందులు పిచికారీ చేయాలని సూచించారు. ఈ–క్రాప్ పూర్తిచేయాలని, రైతులు ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. ప్రస్తుతం ఎండలు తగ్గడంతో వరి పంటకు దోమ, ఇతర తెగుళ్ల ఆశించవచ్చన్నారు. అనంతరం కామేశ్వరిపేట సచివాలయంలో వ్యవసాయ అసిస్టెంట్ పనితీరును సమీక్షించారు.

పింఛన్ అందజేత



పింఛన్ అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

సరుబుజ్జిలి: కొండ్రగూడ గ్రామానికి చెందిన గొండేల సింధూజ తలసేమియా వ్యాధితో బాధపడుతోంది. ఈ మేకు రూ.10వేల పింఛన్ ఇటీవల మంజూరైంది. బుధవారం పింఛన్‌తో పాటు, మంజూరు పత్రం చిగురువలస గ్రామ సచివాలయం వద్ద బుధవారం అందజేశారు. మండల సచివాలయాల కో ఆర్డినేటర్ అత్తులూరి రవికాంత్ (బిట్టు), వైస్ ఎంపీపీ శివానందమూర్తి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, రావివలస సర్పంచ్ వండాన కృష్ణ, కొత్తకోట ఎంపీటీసీ సభ్యుడు సింహాచలం ఉన్నారు.

బై..బై..గణేశా..



వినాయక విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

ఆమదాలవలస: పట్టణంలో పోలీస్ స్టేషన్ ఎదురుగా కూన నాగు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి ఉత్సవాలు బుధవారంతో ముగిశాయి. బుధవారం రాత్రి పట్టణంలో 32 వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పట్టణ ప్రధాన రహదారిపై విగ్రహాలను భారీగా ఊరేగించారు. పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు పట్టణానికి చేరుకొని సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. వివిధ వేషధారణలు ప్రజలను ఆకట్టుకున్నాయి. యువత డాన్స్‌లతో అలరించారు. వినాయక విగ్రహాలను భక్తులు, స్థానికులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పలుచోట్ల అన్నసమారాధనలు ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం



జలుమూరు: తిమడాంలో సంక్షేమ పథకాల లబ్ధి పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



కొత్తూరు: సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

జలుమూరు: అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. తిమడాం పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ ఫలాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఎమైనా సమస్యలు ఉన్నాయా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో కర్షక, కార్మిక, రైతు, మహిళాతోపాటు అన్ని వర్గాల ప్రజలు మళ్లీ సీఎం జగన్‌కే కావాలని కోరుకుంటున్నారన్నారు. గ్రామంలో రజకులకు విశ్రాంతి భవనం, 19 ఆర్ పర్లాం కాలవలో పూడిక తీసి, అవసరమైన చోట సప్టాలు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేను సర్పంచ్ వెలమల సత్యవతి కోరారు. ఈ సమస్యలను గడపగడపకు నిధులతో వెంటనే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వెలమల ప్రభావతి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు మెండ గోవిందరావు, వెలమల అసిరినాయుడు, పార్టీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ, ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, పార్టీ మండల అధ్యక్షుడు కనుసు సీతారాం, అల్లాడ, చల్లవానిపేట సొసైటీ అధ్యక్షులు ఎం.శ్యామలరావు పి.రాజప్పలనాయడు, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు దామ మన్మథరావు, మండల సలహాదారుడు పైడి వితలరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగనన్నే మళ్లీ కావాలి..

కొత్తూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని గూనభద్ర ఆర్‌ఆర్ కాలనీ, గూనభద్ర అపోజిట్ కాలనీల్లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో సీఎం జగన్‌కే మద్దతుగా ఉంటామని కల్లపల్లి శారదతోపాటు పలువురు మహిళలు తెలిపారు. సీఎం జగనన్న పెద్దకొడుకులా పింఛన్‌తోపాటు పలు పథకాలు అందిస్తున్నారని బర్రి కళావతితోపాటు పలువురు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన మొత్తాలు తెలియజేసే కరపత్రాలను అందజేశారు. సాంకేతిక కారణాల వల్ల పథకాలు అందనివారు ఉంటే వారికి కూడా ప్రతీ ఏడాది జూన్, డిసెంబర్ నెలల్లో అవకాశం కల్పిస్తున్నామన్నారు. కాలనీలో తాగునీరు లేక ఇబ్బంది పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి పలువురు మహిళలు తీసుకువచ్చారు. త్వరలోనే ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సారిపల్లి ప్రసాదరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కామక భాగ్యవతి, సర్పంచ్ పెదకోగ సాదుబాబు, కొల్లేపల్లి వైకుంఠరావు, పీఏసీఎస్ చైర్మన్‌లు చింతాడ సూర్యనారాయణ, ఏవీ సరేష్, పార్టీ జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, మీసాల రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి పంకజ్‌దాస్, తదితరులు పాల్గొన్నారు.

చేపల సరఫరా బాధ్యతగా చేపట్టాలి



మినీ లారీని ప్రారంభిస్తున్న ధర్మాన కృష్ణచైతన్య

నరసన్నపేట: ఫిష్ ఆంధ్రా షాపులను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, వీటికి అవసరమైన చేపలను సక్రమంగా సరఫరా చేయాలని పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య కోరారు. మండలంలోని జమ్ములో చేపల సరఫరాకు వినియోగించే మినీ లారీని బుధవారం ప్రారంభించారు. రూ.20 లక్షల విలువ కలిగిన ఈ లారీకి ప్రభుత్వం రూ.8 లక్షల సబ్సిడీ ఇవ్వగా.. మిగిలిన మొత్తాన్ని లబ్ధిదారుడు సమకూర్చుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ వాహనాన్ని బాధ్యతగా వినియోగించాలన్నారు. నరసన్నపేట ఇన్‌చార్జి ఫిషరీస్ అసిస్టెంట్ గోవిందరావు మాట్లాడుతూ ప్రస్తుతం తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి బతికి ఉన్న చేపలను తీసుకువస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు హిరమండలం, గార, శ్రీకాకుళం, నరసన్నపేట, సంతబొమ్మాళి మండలాలకు మినీ లారీలు వచ్చాయన్నారు. ఎంపీపీ ఆరంగి మురళి, తహసీల్దార్ సింహాచలం, జమ్ము సర్పంచ్ వాన గోవిందరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు లుకలాపు రవి, బుద్దల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టాలి

ఎల్.ఎన్.పేట: ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని దబ్బపాడు, చింతలబడవంజ సర్పంచ్‌లు ముద్దాడ మోహిని, ఊట లక్ష్మి అన్నారు. ఆయా పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం గ్రామ సభలను బుధవారం నిర్వహించారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను చేపట్టే పనులను గ్రామ సభల్లో గుర్తించారు. గ్రామ సభ తీర్మానంతో మంజూరైన పనులు చేపట్టేందుకు ప్రాధాన్యం ఇవ్వటం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం టీఏ ఎం.రాధిక, ఫీల్డ్ అసిస్టెంట్లు ఆర్.మన్మథరావు, వి.ధలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు ముద్దాడ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

బూర్జ: ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు ఉపయోగపడేలా పనులు చేపట్టాలని కొళపర్తి పంచాయతీ సర్పంచ్ బొడ్డేపల్లి వరహాలునాయుడు అన్నారు. మండలంలో గల కాలపర్తి సచివాలయంలో బుధవారం ఉపాధి పనులపై గ్రామ సభ నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలన్నారు. జాబ్‌కార్డు కలిగిన ప్రతీ కుటుంబానికి 100 రోజులు పని కల్పించాలన్నారు. ఉపాధి సిబ్బంది, గ్రామ వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వలసల నివారణకే ఉపాధి పనులు

ఆమదాలవలస రూరల్: గ్రామాల్లో వలసలను నివారించేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేపడుతున్నట్లు సర్పంచ్ మానుకొండ రాజేశ్వరి అన్నారు. మండలంలో నెల్లిపర్తి గ్రామ పంచాయతీలో ఉపాధి పనుల ప్రణాళిక ప్రక్రియపై గ్రామ సభను బుధవారం నిర్వహించారు. వచ్చే ఏడాదికి గ్రామాల్లోనే ఉపాధి పనులు గుర్తించడానికి గ్రామసభ ఎంతగానో దోహదపడుతుందన్నారు. గ్రామానికి, రైతుల వ్యవసాయానికి ఉపయోగపడే పనులను గుర్తించి ప్రణాళికలో చేర్చాలని తెలిపారు. వ్యవసాయరంగానికి అనుగుణంగా ఉన్న పిల్ల కాలువలు, చెరువుల్లో పనులు నిర్వహించడం వల్ల వేతనదారులకు ఉపయోగకరంగా మారుతుందన్నారు. గ్రామసభలో వేతనదారులు పాల్గొన్నారు.

టీహెచ్‌ఆర్ సక్రమంగా అందజేయాలి



మడపాంలో పౌష్టికాహారం పంపిణీపై ఆరా తీస్తున్న పీడీ శాంతిశ్రీ

నరసన్నపేట: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా టేక్ హోమ్ రేషన్ (టీహెచ్‌ఆర్) సక్రమంగా అందజేయాలని కార్యకర్తలకు ఐసీడీఎస్ పీడీ బి.శాంతిశ్రీ ఆదేశించారు. మండలంలోని మడపాం, మాకివలస గ్రామాల్లో టీహెచ్‌ఆర్ పొందుతున్న లబ్ధిదారుల గృహాలకు వెళ్లి ఆరా తీశారు. ఫేష్ రికగ్నైజడ్ యాప్ అమలు తీరును పరిశీలించారు. కొన్నిచోట్ల ఈ యాప్ సక్రమంగా పనిచేయడం లేదని కార్యకర్తల నుంచి ఫిర్యాదులు రావడంతో నేరుగా గ్రామాల్లోకి వెళ్లి యాప్ పనితీరును తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలకు ఇస్తున్న పౌష్టికాహారం పక్కదోవ పట్టకుండా ఉండేందుకు వీలుగా ఈ–యాప్‌ను ప్రభుత్వం అమలు చేస్తుందని, ప్రతీ కార్యకర్త విధిగా ఈ యాప్ ద్వారా హాజరుతీసుకుని పౌష్టికాహారం అందివ్వాలన్నారు. సూపర్ వైజర్లు, పీఓలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. చిన్నారుల బరువు, ఎత్తు నమోదు చేయాలపా కపరు. ఇప్పటికే అన్ని కేంద్రాలకు సంబంధిత పరికరాలు అందించామన్నారు. నరసన్నపేట ఐసీడీఎస్ పీఓ నాగమణి, సూపర్ వైజర్ అల్లు రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

విజయసాయిరెడ్డిని కలిసిన చిరంజీవినాగ్



విజయసాయిరెడ్డితో చిరంజీవినాగ్

ఆమదాలవలస: రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.విజయసాయిరెడ్డిని విజయవాడలో పార్టీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమదాలవలస నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితి, గత నాలుగున్నరేళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహాయ, సహకారాలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను చిరంజీవినాగ్ వివరించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లినట్లు వివరించారు. ఈ ప్రభుత్వ పాలనలో నియోజకవర్గంలోని ప్రతీ కుటుంబం సంతోషంతో ఉందన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా పలు సమస్యలకు నియోజకవర్గ ప్రజానీకం పరిష్కారం పొందారని వివరించారు. నియోజకవర్గంలో ప్రతీ ఇంటిని, ప్రతీ ఓటర్‌ను కలిశామన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఎంపీ విజయసాయిరెడ్డి సూచించారని చిరంజీవినాగ్ తెలిపారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

పోలాకి: రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. జడూరు గ్రామంలో రూ.17.5లక్షలతో నిర్మాణం చేపట్టిన విలేజ్‌హెల్త్ క్లినిక్‌ను బుధవారం ప్రారంభించారు. అనంతరం గ్రామసచివాలయం వద్ద ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కోవిడ్ పరిస్థితులు తరువాత దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రజారోగ్యానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ఈ ప్రభుత్వం అధికంగా నిధులు ఖర్చు చేస్తోందని గుర్తుచేశారు. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ ఆస్పత్రులు కార్పొరేట్‌కు దీటుగా తయారు చేశామన్నారు. అనంతరం వైద్యాధికారి చందన్ ఆధ్వర్యంలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సందర్శించారు. అక్కడి సేవలపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య, మండల పరిషత్ సలహాదారుడు ముద్దాడ బైరాగినాయుడు, స్థానిక సర్పంచ్ గొల్లంగి అసిరితాత, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కణితి కృష్ణారావు, పార్టీ నాయకులు చింతు రామకృష్ణారావు, దంత రమణ, అధికారులు పాల్గొన్నారు.

150 పని దినాలు కల్పించాలి



కొత్తూరు: ఉపాధి సిబ్బందికి సూచనలిస్తున్న పీడీ చిట్టిరాజు



హిరమండలం: హిరమండలంలో మొక్కలను పరిశీలిస్తున్న పీడీ చిట్టిరాజు

కొత్తూరు: గిరిజన వేతనదారుల కుటుంబాలకు డిసెంబర్ నాటికి 150 పని దినాలు కల్పించాలని ఉపాధి క్షేత్ర సహాయకులకు డ్వామా పీడీ చిట్టిరాజు సూచించారు. కొత్తూరులో ఉపాధి సిబ్బందితో బుధవారం సమావేశం నిర్వహించారు. 2024–25లో అవసరమైన పనులు ఇప్పటినుంచే గుర్తించాలన్నారు. దివ్యాంగ వేతనదారులకు పనులు కల్పించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, స్థలాలు, రోడ్లుకు ఇరువైపులా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. వాచ్ అండ్ వార్డు కింద రూ.1500 చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. హార్టీకల్చర్ కింద రైతులతో మునగ సాగు చేయించాలన్నారు. ఏపీడీ, ఏపీఓ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ బాధ్యత తీసుకోవాలి

హిరమండలం: ఉపాధి హామీ పథకంలో భాగంగా నాటుతున్న మొక్కల సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని వేతనదారులకు డ్వామా పీడీ చిట్టిరాజు సూచించారు. హిరమండలంలోని ఆర్టీసీ బస్టాండ్, నిర్వాసిత గ్రామ పంచాయతీ పరిధిలోని వంశధార కుడి ప్రధాన కాలువ గట్లపై నాటిన మొక్కలను బుధవారం పరిశీలించారు. ఎక్కడైనా లోపాలు వెలుగచూస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏపీడీ రాధ, ఈసీ సంతోష్‌కుమార్, టీసీ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

విక్రయ కేంద్రం పరిశీలన

కొత్తూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగయాల విక్రయ కేంద్రాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాన్ని జిల్లా వ్యవసాయశాఖ జేడీ శ్రీధర్ సందర్శించారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను పెంచాలని సిబ్బందికి సూచించారు. మరిన్ని కూరగాయలు విక్రయానికి సిద్ధం చేయాలన్నారు.